
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక



సంపుటి : 1 సంచిక : 195 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 10 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 195 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 10 june 2024 PAGES : 8 PRICE : 3/-



- అట్టహాసంగా సాగిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం
- తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీగా ప్రమాణం
- ప్రమాణస్వీకార మహోత్సవానికి తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హాజరు

# మోదీ తీన్మార్

## మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన మోదీ

## ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఢిల్లీ

లోక్ సభ ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ సాధించిన ఎన్డీఏ కూటమి.. కేంద్ర పగ్గాలు మరోసారి చేపట్టింది. మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. మోదీతో ప్రమాణ స్వీకారం చేయించారు. వరుసగా మూడు సార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. దివంగత, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును సమం చేశారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీగా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి 8 వేల మంది అతిథులను ఆహ్వానించారు. మోదీ - మిగతా3లో



### సాధారణ కార్యకర్తలకు కేంద్రమంత్రి పదవి...

# బీజేపీలోనే సాధ్యం

- తెలంగాణలో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందన్న కిషన్ రెడ్డి
- మొదటి నుంచి పార్టీ కోసం పని చేశామని... సిద్ధాంతమే ఊపిరిగా ఉన్నామని వ్యాఖ్య
- తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామన్న కిషన్ రెడ్డి
- వచ్చే 5 ఏళ్లలో 3 కోట్ల ఇల్లు ప్రజలకు కట్టి ఇవ్వబోతున్నామని హామీ
- దక్షిణ భారతదేశంలో పార్టీ పటిష్టం చేయడంలో కార్యకర్తలు దృష్టిపెట్టాలి

హైదరాబాద్

రాష్ట్ర బీజేపీ నేతలకు మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. తెలంగాణ నుంచి ఒక కేంద్రమంత్రి, ఒక సహాయ మంత్రి పదవులు ఇచ్చిన బీజేపీ అధిష్ఠానానికి ధన్యవాదాలు చెప్పారు. సాధారణ కార్యకర్తలకు కూడా కేంద్రమంత్రి పదవులు రావడం కేవలం బీజేపీలోనే సాధ్యమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు - మిగతా3లో

### బీజేపీ రాష్ట్రాధ్యక్షుడిగా

# ఈటల!?



- అమిత్ షా నుంచి ఫోన్...
- ఈటలకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి?
- అసోం సీఎంను కలవాలని ఈటలకు అమిత్ షా సూచన
- హిమంత బిశ్వశర్మతో సమావేశమైన ఈటల రాజేందర్
- బీజేపీ అధ్యక్ష బాధ్యతల అంశం చర్చకు వచ్చినట్లుగా కథనాలు

హైదరాబాద్:

కేంద్రంలో మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టబోతున్న తరుణంలో అనేక రాష్ట్రాల్లో ఎంపీలకు మంత్రి పదవులు వరించాయి. తెలంగాణలో కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రి పదవులు వరించాయని ప్రచారం సాగుతోంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వంలో పదవిని ఆశించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆశాభంగం తప్పలేదు. ఆయన్ని బుజ్జగించేందుకుగానూ కాషాయపార్టీ బీజేపీ రాష్ట్రాధ్యక్ష పదవిని ఈటలకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ని అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించి, ఆ స్థానంలో కిషన్ రెడ్డిని కూర్చోబెట్టారు. ఇప్పుడు వారిద్దరిని కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని చూస్తున్న మోదీ - షా ద్వయం రాష్ట్రంలో పార్టీ పగ్గాలను ఈటలకు అప్పగించాలని భావిస్తోందట. మంత్రి పదవి ఆశించి - మిగతా3లో

# అక్షర యోధుడికి వీడ్కోలు



- రామోజీరావు అంత్యక్రియలు పూర్తి..
- రామోజీరావు పాడె మోసిన నారా చంద్రబాబు
- ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో కొడుకు కిరణ్ చేతులమీదుగా అంతిమ సంస్కారాలు
- అంత్యక్రియల స్థలాన్ని(స్మారక కట్టడం) ముందుగానే నిర్ణయించుకున్న రామోజీరావు

హైదరాబాద్

రామోజీ ఫిల్మ్ సిటీలోని స్మృతివనంలో రామోజీ గ్రూపు సంస్థల అధినేత, మీడియా మ్పెఘల్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో కొడుకు కిరణ్ చేతులమీదుగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతిమయాత్రను ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసం నుంచి రామోజీ గ్రూపు సంస్థల కార్యాలయాల మీదుగా స్మారక కట్టడం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో సినీ, రాజకీయ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం తరపున ముగ్గురు అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ పోలీసులు గౌరవవందనం చేశారు. చంద్రబాబు, నారా లోకేశ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, నామా నాగేశ్వరరావు, వి.హనుమంతరావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సుజనా చౌదరి, - మిగతా3లో



## కల్పనా సోరెన్ వచ్చేశారు... జాగ్రత్త

- ఝార్ఖండ్ సీఎంకు బీజేపీ ఎంపీ హెచ్చరిక
- మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ అరెస్ట్
- సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంపాయీ సోరెన్
- ఉప ఎన్నికల్లో హేమంత్ భార్య కల్పన విజయం
- కల్పన వచ్చారు... జాగ్రత్త అంటూ బీజేపీ ఎంపీ హెచ్చరిక

# రెవెన్యూశాఖలో మళ్ళీ వీఆర్వోలు!

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ట్రెసా వినతి



షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో
హైదరాబాదు జూన్ 09

గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో) వ్యవస్థను తిరిగి రెవెన్యూ శాఖ లోకి తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం (ట్రెసా) ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేసింది శుక్రవారం హైదరాబాదు లో మంత్రిని ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు కె.నిరంజన్‌రావు వీఆర్వో ల ఐకాస అధ్యక్షుడు గోల్కొండ సతీష్ లు కలిసి పలు సమస్యలను వివరించారు. 'ప్రస్తుతం క్షేత్రస్థాయి విధులకు సిబ్బంది అవసరం ఎంతో ఉందని ఇటీవలి ఎన్నికల్లో వీఆర్వో లు, వీఆర్ఏలు లేక నిర్వహణ పరంగా అనేక ఇబ్బందులు తలెత్తాయి. వీఆర్వో లను తిరిగి తీసుకోవడం ద్వారా శాఖ బలోపేతమవుతుంది. వారికి కారుణ్య నియామకాలు సొంత జిల్లాలకు బదిలీ శాఖలో చేరేందుకు ఐచ్ఛికాలు కల్పించాలి. ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహసిల్దార్ లు డిప్యూటీ తహసిల్దార్ లు తిరుగు బదిలీలు చేపట్టాలి' అని వారు కోరారు. మంత్రి స్పందిస్తూ త్వరలోనే తిరుగు బదిలీలు పూర్తి చేస్తామని వీఆర్ఏ వీఆర్వో ల సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ తోనే భారత్ కు బంగారు భవిష్యత్తు

**బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూన్ 09** భారత్ కు బంగారు భవిష్యత్తు ప్రధాని మోడీ తోనే సాధ్యమని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ అన్నారు. ఎన్డీఏ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన సందర్భంగా కంతుల శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి జవహర్ లాల్ నెహ్రూ తర్వాత హ్యాట్రిక్ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేపట్టి రికార్డు సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. భారత దేశాన్ని సమర్థవంతంగా పరిపాలిస్తూ దేశానికి శ్రీరామరక్ష గా ఉంటూ దేశాన్ని కాపాడగలిగిన ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. ప్రధాన మంత్రిగా మూడోసారి నరేంద్ర మోడీ కావడం పట్ల దేశంతో పాటు ప్రపంచమంతా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు . ఇండియా కూటమి అధికారాన్ని పొందేందుకు ఎన్ని కుట్రలు చేసినా దేశ ప్రజలు పట్టించుకోలేదని అన్నారు. రాబోయే ఐదేళ్లలో మోదీ సారథ్యంలో భారతదేశం అగ్ర దేశంగా రూపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మోదీ కేబినెట్‌లో వీరంతా ఔట్




భారత ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ వరుసగా మూడోసారి మరికొద్ది గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మోదీతో పాటు ఆయన కేబినెట్‌లో ఉండే ఎంపీలపై క్లారిటీ వచ్చింది. మొత్తం 57 మంది మంత్రులు ఇవాళ ప్రమాణం చేయనున్నారు. అయితే గత మోదీ మంత్రివర్గంలో కీలకంగా ఉన్న కొందరికి ప్రస్తుత మంత్రివర్గంలో చోటు దక్కనట్లు తెలుస్తోంది. ఎంపీలుగా గెలిచినా.. వారికి మొదటి విడత మోదీ కేబినెట్‌లో అవకాశం లభించలేదు. గత మోదీ కేబినెట్‌లో మంత్రులుగా ఉన్న నిసిత్ ప్రమాణిక్, నారాయణ్ రాణే, స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్ వంటి కీలక నేతలు మోదీ 3.0 కేబినెట్ నుంచి ఔట్ అయినట్లు తెలుస్తోంది. కొంతమంది ఎన్నికల్లో ఓడిపోవడంతో మంత్రి పదవి దక్కకపోగా.. మరికొందరు ఎంపీలుగా గెలిచినా కేబినెట్‌లో చోటు లభించలేదు. అమేథీ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన స్మృతి ఇరానీ మోదీ 3.0 నుంచి ఔట్ అయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన పురుషోత్తం రూపాలాకు కొత్త ప్రభుత్వంలో చోటు దక్కలేదు. కేరళలోని తిరువనంతపురం నుంచి బీజేపీ అభ్యర్థిగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌కు గట్టి పోటీ ఇచ్చి ఓటమి చెందిన రాజీవ్ చంద్రశేఖర్‌కు మోదీ కొత్త కేబినెట్‌లో అవకాశం లేనట్లు తెలుస్తోంది. ఖేరీ లోక్‌సభ స్థానం నుంచి ఓటమిచెందిన అజయ్ మిశ్రా తేనీ, హిమాచల్‌లోని హమీర్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిన అనురాగ్ ఠాకూర్‌కు కేంద్రమంత్రి మండలిలో చోటు దక్కనట్లు తెలుస్తోంది.

**గతంలో మంత్రులుగా ఉండి అవకాశం కోల్పోయినవాళ్లు..**

నారాయణ్ రాణే, అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, అర్జున్ ముండా, స్మృతి ఇరానీ, ఆర్కే సింగ్, మహేంద్ర నాథ్ పాండే, అశ్విని కుమార్ చౌబే, వీకే సింగ్, సాధ్వి నిరంజన్ జ్యోతి, సంజీవ్ బలియన్, రాజీవ్ చంద్రశేఖర్, దర్శన జర్దోష్, వి మురళీధరన్, మీనాక్షి లేఖి గత మోదీ కేబినెట్‌లో పనిచేశారు. ప్రస్తుతం మోదీ 3.0లో వీరికి అవకాశం దక్కలేదు.

**సీనియర్లకు అవకాశం..**

తాజా మోదీ కేబినెట్‌లో పలువురు సీనియర్లకు అవకాశం ఇస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రులు కొందరిని కొత్త కేబినెట్‌లోకి తీసుకున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, హర్యానా మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌ను మోదీ తన టీమ్‌లో చేర్చుకోవడంతో గత మంత్రివర్గంలోని కొందరు పదవులు కోల్పోయినట్లు తెలుస్తోంది. దీంతో కొందరికి అవకాశం కోల్పోయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కేబినెట్‌లో ఎవరంటే..**

జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, జితేంద్ర సింగ్, ఎస్పీఎస్ బాఘెల్, అన్నపూర్ణా దేవి, వీరేంద్ర కుమార్, పంకజ్ చౌదరి, శోభా కరంద్లాజే, కృష్ణ పాల్ గుర్జార్, ఎల్ మురుగన్ మోదీ కేబినెట్‌లో మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి జి కిషన్ రెడ్డికి మోదీ కేబినెట్‌లో మరోసారి అవకాశం లభించింది.

## విగ్రహానికి పూలదండ వేస్తుండగా కూలిన క్రేన్ లిఫ్ట్.. తర్వాత ఏం జరిగిందంటే?



**భోపాల్:** విగ్రహానికి పూలదండ వేస్తుండగా క్రేన్ లిఫ్ట్ కూలింది. దీంతో దానిలో ఉన్న ఇద్దరు నాయకులు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. మహారాణా ప్రతాప్ జయంతి నేపథ్యంలో భోపాల్‌లోని విగ్రహానికి పూలమాల వేసేందుకు 66వ వార్డు కౌన్సిలర్ జితేంద్ర సింగ్ రాజ్‌పుత్ ప్రయత్నించారు. తన బంధువుతో కలిసి క్రేన్ లిఫ్ట్‌లో 20 అడుగుల ఎత్తుకు వెళ్లారు. విగ్రహం దగ్గరకు లిఫ్ట్‌ను తీసుకెళ్లాలని క్రేన్ ఆపరేటర్‌కు సూచించారు. కాగా, మహారాణా ప్రతాప్ విగ్రహం వద్దకు క్రేన్ లిఫ్ట్ చేరగా పూలదండ వేసేందుకు జితేంద్ర సింగ్ రాజ్‌పుత్ ముందుకు వంగారు. అయితే లిఫ్ట్ వెల్డింగ్ విరిగిపోవడంతో అది కూలిపోయింది. దీంతో అందులో ఉన్న జితేంద్ర సింగ్, అతడి బంధువు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో జితేంద్ర సింగ్ కాలు విరిగింది. వారిద్దరిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## నన్ను క్షమించండి

### బీజేడీ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్న వీకే పాండియన్



**భువనేశ్వర్:** ఒడిశా ప్రజలు తనను క్షమించాలని బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ కీలక అనుచరుడు వీకే పాండియన్ అన్నారు. నవీన్ పట్నాయక్‌ను శాసిస్తున్నట్లుగా, ఆయన రాజకీయ వారసుడిగా ప్రచారం జరుగడం, ఎన్నికల్లో బీజేడీ ఓటమి నేపథ్యంలో క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆదివారం ఒక వీడియో సందేశాన్ని పాండియన్ విడుదల చేశారు. చిన్న పల్లెకు చెందిన అతి సామాన్య కుటుంబం నుంచి తాను వచ్చానని తెలిపారు. ఐఏఎస్‌లో చేరి ప్రజలకు సేవ చేయాలనేది తన చిన్ననాటి కోరిక అని చెప్పారు. భగవంతుడైన జగన్నాథుడు దానిని సాకారం చేశారని అన్నారు. కాగా, తన కుటుంబం మూలాలు కేంద్రపారాకు చెందినవి కావడంతో తమిళనాడు నుంచి ఒడిశాకు తాను వచ్చినట్లు వీకే పాండియన్ తెలిపారు. ఒడిశా గడ్డపై అడుగు పెట్టిన తొలి రోజు నుంచే అపారమైన ప్రజల ప్రేమ, గౌరవం తనకు లభించాయని చెప్పారు. ప్రజల కోసం తాను చాలా కష్టపడి పనిచేశానని అన్నారు. తనకున్న ఏకైక ఆస్తి తన పూర్వికుల నుంచి సంక్రమించినదని వివరించారు. 'ఈ జీవితకాలంలో నేను సంపాదించిన అతిపెద్ద సంపాదన ఒడిశా ప్రజల ప్రేమ, ఆప్యాయత వారి ఆదరాభిమానాలు' అని అన్నారు. మరోవైపు 12 ఏళ్ల కిందట ప్రభుత్వ అధికారిగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన తాను తన గురువైన నవీన్ పట్నాయక్‌కు సహాయం చేసేందుకే బీజేడీలో చేరినట్లు వీకే పాండియన్ తెలిపారు. ఇదే తన ఏకైక ఉద్దేశమని, నిర్దిష్ట రాజకీయ పదవి లేదా అధికారం కోసం తనకు ఎలాంటి కోరిక లేదని చెప్పారు. తాను రాజకీయ అభ్యర్థిని కాదన్న ఆయన, బీజేడీలో ఏ పదవిని నిర్వహించలేదని వెల్లడించారు. 'కొన్ని అవగాహనలు, కథనాలను సూటిగా సెట్ చేయాలనుకుంటున్నా. బహుశా ఈ రాజకీయ కథనాలను సరైన సమయంలో సమర్థవంతంగా ఎదుర్కోలేకపోవడమే నా లోటు' అని అన్నారు. కాగా, రాజకీయాల్లో చేరాలనే తన ఉద్దేశం కేవలం నవీన్‌బాబుకు సహాయం చేయడం కోసమేనని వీకే పాండియన్ స్పష్టం చేశారు. 'ఇప్పుడు క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా. ఈ ప్రయాణంలో ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి. నాపై జరిగిన ప్రచారం వల్ల బీజేడీకి నష్టం జరిగి ఉంటే క్షమించండి' అని అన్నారు. ఒడిశాను ఎప్పుడూ తన హృదయంలో ఉంచుకుంటానని, గురువు నవీన్‌బాబును తన శ్వాసలో ఉంచుకుంటానని పాండియన్ తెలిపారు. ఒడిశా, నవీన్ పట్నాయక్ శ్రేయస్సు కోసం జగన్నాథుడిని ప్రార్థిస్తానని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జూన్ 09** గోదావరి ఖని నుండి హుజురాబాద్ మీదిగా బూడిద లోడ్ తో వెళ్తున్న లారీలు పరిశీలిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆ బూడిద లారీల ద్వారా వందలాది కోట్లు కుంభకోణం జరుగుతుందని ఆ బూడిద లారీల రవాణా కుంభకోణంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం ఉందని అనుచితంగా మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తాలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఎన్నికలలో తప్పుడు మాటలు చెప్పి కుటుంబ సభ్యులం చచ్చిపోతామని చెప్పి ఓట్లు వేయించుకొని ఒక ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత కూడా ఒక ఎమ్మెల్యే చేయవలసిన కర్తవ్యాన్ని మర్చిపోయి ఒక వీధి నాయకునిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం లేని విషయం పైన అనుచితంగా వాక్యాలు చేసినందుకు అట్టి మాటలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేనిచో హుజురాబాద్ నియోజకవర్గం లో పాడి కౌశిక్ రెడ్డిని తిరుగనియ్యబోమని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్ 11వ వార్డు కౌన్సిలర్ బిట్ల మోహన్ తోట స్వప్న పొనగంటి రవి బుర్ర కుమార్ గౌడ్ దొగ్గల భాస్కర్ మేక మల్ల అశోక్ కోడిగుడి మొగులయ్య దేవేంద్ర చారి ఏబూసి ఓదెలు చాంద్ పాషా రాజ కొమురయ్య పొన్నగంటి కుమార్ పొనగంటి విష్ణువర్ధన్ సతీష్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

## లయోలా పబ్లిక్ స్కూల్లో 2004-05 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జూన్ 09** జమ్మికుంట పట్టణంలోని లయోలా పబ్లిక్ స్కూల్ లో 2004- %ా%5 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. లయోలా పబ్లిక్ స్కూల్ ఆత్మీయ సమ్మేళనంలో కరస్పాండెంట్ అనుమాస రాజేందర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేయడం గర్వంగా ఉందని ఎనలేని సంతోషంగా ఉందని అన్నారు స్కూలు స్థాపించిన నుండి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులకు విద్య నేర్పించే భాగ్యం కలిగినందుకు నాకు చాలా సంతోషకరంగా ఉందని అన్నారు లయోలా పబ్లిక్ స్కూల్ లో ఎంతోమంది అధ్యాపకులకు విద్యార్థులకు విద్యాభ్యాసం చేసినందుకు హాస్టల్ లో వార్డెన్ లకు హాస్టల్ లో పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రుల కష్టార్జితం తోనే మా స్కూలు నడిచి నందుకు వారి కష్టార్జితం ద్వారానే మేము స్కూలు నడిపించామని అన్నారు, లయోలా పబ్లిక్ స్కూల్ లో అధ్యాపకులకు పనిచేసిన ప్రతి ఒక్క రికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనమాస రాజేందర్ ను విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి శ్రీధర్ రెడ్డి ఉపేందర్ నాగేష్ షకీల్ రమేష్ మూర్తి రత్నాకర్ శేషాచార్యులు శ్యామ్ రావు తిరుపతి ఇస్మాయిల్ రవి వీరితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

## ధర్మపురి అరవింద్ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల డివిజన్ ప్రతినిధి జూన్ 09** జగిత్యాల జిల్లా కోరుట్ల బీజేపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణం లోని ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్చార్జి ఒద్దపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కృషి వల్ల తెలంగాణలో ఎనిమిది ఎంపి స్థానాలు గెలుచుకుందని రెండో సారి ఇందూరు పార్లమెంట్ ఎంపి గా గెలుపొందిన ధర్మపురి అరవింద్ కు బూత్ అధ్యక్షులు కార్యకర్తల తరఫున శుభాకంక్షలు తెలిపారు. ముచ్చటగా మూడో సారి భారత ప్రధాన మంత్రి గా గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసి భాధ్యతలు చేపట్టబోతున్న శ్రీ నరేంద్ర మోదీ కు అభినందనలు తెలిపారు. అనంతరం బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషీ చేసిన బూత్ అధ్యక్షులకు కార్యకర్తలకు ఘనంగా సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు టౌన్ ఇన్చార్జి బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణ బ్రాహ్మణ సేవా పరిషత్తు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జూన్ 09** కోరుట్ల పట్టణ బ్రాహ్మణ సేవా పరిషత్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం సాయంత్రం స్థానిక వాసవి కళ్యాణ భవనంలో జరిగింది . ఇందులో భాగంగా బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ అధ్యక్షులుగా కలకుంట్ల నితిన్ కుమార్ ఆచార్య ప్రధాన కార్యదర్శిగా దండం రాజు స్వరాజ్ శర్మ కోశాధికారిగా ఉపాధ్యక్షులు గా బీర్నంది నరసింహాచార్యులు బ్రహ్మన్న గారి కృష్ణ కుమార్ శర్మ పాలెపు శివరామకృష్ణ శర్మ సాంస్కృతిక విభాగం ప్రతినిధులుగా పాలెపు భరద్వాజ శర్మ బ్రహ్మన్న గారి అరుణ్ కుమార్ శర్మ దేశ్ ముఖ్ ఫణీంద్ర శర్మ యువజన విభాగం ప్రతినిధిగా సేనాపతి ఆచార్య కృష్ణ చంద్ర ఇతర కార్యవర్గ సభ్యులుగా కంజర్ల మధు కృష్ణ ఆచార్య దేగామ ప్రదీప్ శర్మ నారంభట్ల శ్రీధర్ శర్మ బస్వరాజు పూర్ణ చందర్ రావు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పురప్రముఖులు వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 10.06.24 సోమవారం

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం

# మాజీ ఎమ్మెల్యే సూరా పాపిరెడ్డి ఇల్లు ఎక్కడ?

## మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

## ఇంటి పన్ను బకాయి అంటూ ఫ్లెక్సీలో పాపిరెడ్డి పేరు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 9)

సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సూరా పాపిరెడ్డి కనిగిరి మున్సిపాలిటీకి ఇంటి పన్ను బకాయి ఉందంటూ కనిగిరి పట్టణంలో మున్సిపల్ అధికారులు ఫ్లెక్సీలు వేశారు. పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు దర్శనం ఇచ్చాయి. రూ.లక్షల్లో బకాయిలు ఉన్న వారి పేర్లను ఫ్లెక్సీలలో ప్రచురించారు. ఆ జాబితాలో సూరా పాపిరెడ్డి అసెస్‌మెంట్ నెంబర్ 1150003498 తో ఈ ఏడాది మార్చి వరకు రూ.1.85 లక్షలు ఇంటి పన్ను ఉన్నట్లు ఫ్లెక్సీలో ప్రదర్శించారు. అయితే పాపిరెడ్డికి వ్యక్తిగతంగా ఎమ్మెస్సార్ రోడ్డులోని పినాకినీ బ్యాంకుకు ఎదురు గతంలో ఇల్లు ఉంది. ఆ ఇంటిని ఆయన మరణం అనంతరం ఆయన కుమారులు మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్‌కు అమ్ముకున్నారు. కనిగిరిలో ఇల్లు లేని సూరా పాపిరెడ్డి ఇంటి పన్ను బకాయి ఏంటనే చర్చ కనిగిరిలో జరుగుతుంది. విలువలతో రాజకీయం చేసిన సీపీఎం నేత మాజీ ఎమ్మెల్యే సూరా పాపిరెడ్డి ఇంటి పన్ను బకాయి ఉందంటూ మున్సిపల్ అధికారులు ఫ్లెక్సీలు ప్రదర్శించడంపై ఆయన వ్యక్తిగత అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**సుందరయ్య భవన్ ఇంటి పన్నుతో పాపిరెడ్డికి ఏం సంబంధం?**

స్వర్గీయ సూరా పాపిరెడ్డి పేరుతో మాజీ మంత్రి కాశిరెడ్డి బజార్‌లోని సుందరయ్య భవన్(సీపీఎం ఆఫీసు)కు సంబంధించిన ఇంటి పన్ను కనిగిరి గ్రామ పంచాయతీలో పాపిరెడ్డి పేరు నమోదై ఉంది. పాపిరెడ్డి ఆ రోజుల్లో సీపీఎం పార్టీ బాధ్యులుగా ఉన్నారు. దాంతో ఆ రోజుల్లో పాపిరెడ్డి పేరుతో ఇంటిపన్ను వేశారు. 2007లో పాపిరెడ్డి మరణించారు. ప్రస్తుత సీపీఎం బాధ్యులు సుందరయ్య భవన్ ఇంటిపన్ను చెల్లించాల్సి ఉంది. సీపీఎం ఆఫీసు అని తెలిసినా మున్సిపల్ అధికారులు సూరా పాపిరెడ్డి పన్ను బకాయి అంటూ ఫ్లెక్సీలో పేరు వేయడం సర్వత్రా విమర్శలకు దారితీస్తుంది. సీపీఎం నాయకులంటే అధికారులకు భయమా అనే చర్చ నడుస్తోంది. సీపీఎం పార్టీ ఆఫీసు పన్ను బకాయికు సంబంధించి ప్రస్తుత బాధ్యుల నుంచి పన్ను వసూలు చేయాల్సిన అధికారులు, మరణించిన పాపిరెడ్డి బకాయి ఉందంటూ ఫ్లెక్సీలలో వేసి ఆయన అభిమానులను అధికారులను అవమానిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పన్ను బకాయిల జాబితాలో నుంచి సూరా పాపిరెడ్డి పేరు తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**ఇది సరైన పద్ధతి కాదు**
**పీవీ శేషయ్య, మాజీ సీపీఎం నాయకులు**

సీపీఎం కార్యాలయం బాధ్యులు రెగ్యులర్‌గా పన్ను చెల్లించకపోవడం ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడమేనని పీవీ శేషయ్య అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం గమనార్హం.


**మున్సిపల్ కమిషనర్ ఏమన్నారంటే..**

సీపీఎం ఆఫీసుకు ఇంటి పన్నుకు సంబంధించి సూరా పాపిరెడ్డి పేరుతో ఫ్లెక్సీ ఎందుకు వేశారని వెలుగు ప్రతినిధి కమిషనర్ రంగారావును ప్రశ్నించగా అనాధిగా సూరా పాపిరెడ్డి పేరుతో ఇంటి పన్ను ఉండటం వలన ఆయన పేరు వేసినట్లు తెలిపారు.

ఆఫీసుకు సంబంధించి ఇంటి పన్నులో పేరు మారలేదన్నారు. ఆఫీసుకు సంబంధించి ఇంటి పన్ను చెల్లించకపోతే నోటీసు ఇచ్చి జప్తు చేస్తామన్నారు.

# మొదలైన కార్పొరేట్ వేట

పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలు
అడ్మిషన్ల కోసం పీఆర్వోల గాలింపు
ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం
తల్లిదండ్రులను ఆకర్షించే రాయితీలు
ముందుగానే సీట్లు రిజర్వు చేసుకోవాలని డిమాండ్
అడ్మిషన్ ఫీజు కింద రూ.5 వేలు వసూలు
విద్యాహక్కు చట్టం 2005 నిబంధనలు గాలికి
కొరవడిన విద్యాశాఖ నియంత్రణ



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 9)

విద్యా సంవత్సరం ఇంకా పూర్తికాక మునుపే 2023 అడ్మిషన్ల వేట ప్రారంభమైంది. కార్పోరేట్ విద్యా సంస్థలు పీఆర్వోలను నియమించుకుని అడ్మిషన్ల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఇంటింటికి తిరిగి కరపత్రాలు, బ్రోచర్లు పంపిణీ చేస్తూ తల్లిదండ్రులను మాయలో పడవేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల జాబితా తీసుకుని మరీ మా పాఠశాలలో ఐతే ఐఐటి, ఎంసెట్, నీట్ వంటి ర్యాంకులు వస్తాయంటూ నమ్మబలుకుతున్నారు. ముందుగా దరఖాస్తు చేసుకుంటే ఫీజుల్లో రాయితీలంటూ నమ్మిస్తున్నారు. గత రెండేళ్ళగా కోవిడ్‌తో ఈ విధానం కాస్త వెనక్కు తగ్గి ఊపిరిపీల్చుకుంటున్న తల్లిదండ్రులకు ఈ ఏడాది కార్పోరేట్ పాఠశాలల వేధింపులు తప్పడంలేదు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ముగియక ముందే విద్యా వ్యాపారానికి తెరతీశాయి. అక్రమ అడ్మిషన్లకు తెరలేపి భారీ మొత్తంలో ఫీజులు దండుకుంటున్నా విద్యాశాఖ పర్యవేక్షించడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల గుంటూరు విద్యానగర్‌లోని రెండు పాఠశాలల్లో అడ్మిషన్ కోసం ప్రవేశపరీక్ష నిర్వహించారు. ఇందుకు దరఖాస్తు ఫీజు రూ.300, అడ్మిషన్ ఫీజు కింద రూ.6 వేలు వసూలు చేశారు. ఈ పాఠశాలకు విద్యాశాఖ నోటీసులు జారీ చేసింది. ఒంగోలులో ఒక పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు రూ. 6 వేలు విలువైన పది సిలబస్ పుస్తకాలు అంటగట్టారు. (తరువాయి 4లో...)

# వైసీపీ కంచుకోట యర్రగొండపాలెం

4

యర్రగొండపాలెం నియోజకవర్గం మరో పులివెందులని మరోసారి రుజువు చేశారు
విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యేగా గెలిపించారు
ప్రజల మద్దతు పొందిన ప్రభుత్వం ప్రజలను కాపాడే ప్రయత్నం చేయాలి
అధికారాన్ని సొంత ఇంట్లో వస్తువుగా ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



# వైసీపీ అడ్డాలో ఫిఫ్టీ.. ఫిఫ్టీ..

దశాబ్ద కాలపు ఆధిక్యతకు మోకాలడ్డిన టిడిపి
నాడు మెజారిటీలో హీరో..నేడు జీరో
వైసీపీ నేత కోరలు పీకిన జనం
యనమదలలో ఇదీ పరిస్థితి

4




# ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాం

ఓటమి పై సమీక్షించుకుంటున్నాం
వైసీపీ కార్పొరేటర్లతో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత సమావేశం
శిలాఫలకాలు పగలకొట్టడం, దౌర్జన్యాలు చేస్తున్నారు
ఇలాంటివి టీడీపీ నాయకులు ఆపాలి
ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాలు మారుతుంటాయని, తుది తీర్పు ప్రజలదేనని, ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. ఒంగోలులోని నగర మేయర్ ఇంట్లో వైసీపీ కార్పొరేటర్లతో మేయర్ ఆదివారం సమావేశమయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ (తరువాయి 4లో...)

# మొదలైన కార్పోరేట్ వేట



నిబంధనలకు విరుద్ధంగా పది క్లాసులు నిర్వహిస్తున్నారు. సెల్లార్లోనే పుస్తకాల కౌంటర్ నిర్వహిస్తున్నారు. మరో పాఠశాలలో ప్రతి ఆదివారం గుట్టుచప్పుడు కాకుండా అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తూ ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా దండుకున్నారు. విద్యాహక్కు చట్టం 2005 ప్రకారం ఏ పాఠశాలలో కూడా అడ్మిషన్ల కోసం టెస్టులు నిర్వహించకూడదు. ఇలా టెస్టులు నిర్వహించే పాఠశాల గుర్తింపు రద్దు చేయడంతో పాటు రూ.లక్షల్లో జరిమానా విధించే అధికారం విద్యాశాఖకు ఉంది. అయితే ఈ నిబంధనలు పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రముఖ విద్యాసంస్థల ముసుగులో చెలామణి అవుతున్న సంస్థలు ఇప్పటికే అక్రమ అడ్మిషన్లుకు తెరలేపాయి.

**దబ్బే పరమాధిగా అడ్మిషన్లు..**

ఆంగ్ల మాధ్యమంలో అపార అనుభవం, అంతర్జాతీయ సిలబస్‌తో బోధన చేస్తామని చెప్పుకొనే రెండు పాఠశాలల యాజమాన్యం కేవలం దబ్బే పరమాధిగా అడ్మిషన్లు నిర్వహిస్తోంది. ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు అడ్మిషన్ టెస్టు నిర్వహించి వారి తల్లిదండ్రుల నుంచి రూ. 5 వేల నుంచి రూ.10 వేల వరకు దండుకుంటున్నాయి. ముందుగానే సీట్లు రిజర్వు చేసుకోవాలని తల్లిదండ్రులకు పరోక్షంగా సమాచారం పంపుతున్నాయి. ఫలితంగా ఆదివారం వచ్చిందంటే ఆయా పాఠశాలల ప్రాంగణాలు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో నిండిపోతున్నాయి. పలు పాఠశాలకు కనీసం ఆటస్థలం కూడా లేదు. కానీ ఆ పాఠశాల ఆదివారం వచ్చిందంటే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఆ పాఠశాలలో ఉత్తీర్ణత అంతంత మాత్రమే అయినా ఆంగ్లమాధ్యమం పేరుతో భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు.

**పైరవీలకే పరిమితమైన క్లస్టర్ రిసోర్సు పర్సన్లు**

జిల్లాలో ప్రతి ఎంఈవో పరిధిలో పదుల సంఖ్యలో క్లస్టర్ రిసోర్సు పర్సన్లు(సీఆర్పీ) ఉంటారు. ప్రత్యేకించి నగర, మున్సిపల్, పట్టణ, మండల కేంద్రాల్లో వీరు పాఠశాలల్ని పర్యవేక్షించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, ప్రైవేటు పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలు, అక్రమ అడ్మిషన్లు, గుర్తింపు లేని పాఠశాలల గురించి పూర్తి స్థాయిలో సమాచారం ఎంఈవోకు ఇవ్వాలి.

అయితే అనేక చోట్ల సీఆర్పీలు పైరవీలకే పరిమితం అయ్యారనే అరోపణలు ఉన్నాయి. అక్రమాలకు పాల్పడే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలు బయటకు చెప్పకుండా భారీ మొత్తంలో దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాలు వీరికి మామూళ్లు ఇవ్వాల్సిందేననే ఆరోపణలున్నాయి.

ఈ నేపథ్యంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జరిగే అక్రమ అడ్మిషన్ల గురించి వీరు తెలిసినా నోరుమెదపడం లేదనే వాదన ఉంది. పాఠశాల వ్యవహారం కూడా అక్కడి తల్లిదండ్రులు విద్యాశాఖకు సమాచారం ఇచ్చిన తరువాతే బహిర్గతం అయింది. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు కార్పోరేట్ కార్యకలాపాల పై దృష్టి సారించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వైసీపీ కంచుకోట యర్రగొండపాలెం





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 9)**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో విపత్కర పరిస్థితుల్లో కూడా పెద్ద ఎత్తున అండగా నిలబడి ఎమ్మెల్యేగా తన గెలుపుకి కృషిచేసిన ప్రతి ఒక్క వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు ఆదివారం తాటిపర్తి చంద్రశేఖర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ప్రజలకు మంచి చేయాలని తెలిపారు. కానీ కొంతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో ఏ పార్టీ ఎప్పుడు గెలవనట్లుగా టీడీపీ పార్టీ మాత్రమే ఒంటరిగా గెలిచినట్లుగా వారు చేస్తున్న ఆకృత్యాలు, గొడవలు, వివాదాలు సృష్టించడం సరైన విధానం కాదన్నారు. ప్రజల మద్దతును పొందిన ప్రభుత్వం ప్రజలను కాపాడే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. కావాలని ప్రజల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాల్సిందిగా తెలిపారు. బొమ్మలను ధ్వంసం చేయడం నియమాలను, నిబంధనలను పాటించకుండా వారి యొక్క పేర్లను రాసుకోవడం, ఎలాంటి జీవోలు లేకుండా వ్యక్తిగతంగా అధికారాన్ని వారి సొంత ఇంట్లో వస్తువుగా ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా భావిస్తున్నానన్నారు. మేము కూడా ప్రభుత్వానికి సహకరిస్తామని యర్రగొండపాలెం అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రధాన సమస్య నీటి సమస్యని వెలిగొండ ప్రాజెక్టు ద్వారా తాగు,సాగునీరు ప్రజలకు అందేలా ప్రభుత్వ బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అరుణ బాయ్, ఎంపీపీ దంత కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్.కె జబీబుల్లా, ఉడుముల శ్రీనివాసరెడ్డి, నోముల శ్రీనివాస్ ఎంపీటీసీ హరిబాబు నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాం



ఎలక్షన్ జరిగి కౌంటింగ్ అయిపోయింది. ఎందువల్ల ఓడిపోవడం జరిగిందనేది కారణాలు ఏమిటని అనే అంశాలపై సమావేశమయ్యామని మీడియాకు వివరించారు. మేము ఇంకా షాక్ లోనే ఉన్నామని, వైసీపీ గవర్నమెంట్లో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రజలు మనసుల్లో స్థిర స్థాయిగా ఉన్నాడని అందరు భావిస్తున్న తరుణంలో ఇంత భారీ ఓటమి అనేది తట్టుకోలేకపోతున్నామని మేయర్ ఆవేదన వ్యక్త పరిచారు. ఒంగోలు నగరంలో డివిజన్లో ఓడిపోవడానికి జరిగిన లోపాలపై కార్పొరేటర్‌లతో సమీక్ష చేసామన్నారు. తుది తీర్పు ప్రజలదే ప్రజలిచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నట్లు గంగాడ సుజాత తెలిపారు. ఒంగోలు నగరంలో వైసీపీ చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేసి శిలాఫలకాలు వేయడం జరిగిందని, టిడిపి గెలవడంతో అవి పగలకొట్టడం, దౌర్జన్యాలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే డివిజన్లోని కొందరు యువకులు భయపడి బయటికి వెళ్లడం జరిగిందని, అలాగే డివిజన్లో భయాందోళనకు గురి చేస్తున్నారని కార్పొరేటర్లు తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. వీటిని అరికట్టేందుకు పోలీసులు దృష్టికి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దృష్టికి తీసుకువెళ్లాలని అనుకుంటున్నామని తెలిపారు. ఇలాంటివి జరగకుండా ఒంగోలులో ఆపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చట్ట ప్రకారం ఐదేళ్లల్లో అవిశ్వాస తీర్మానం పెట్టడానికి లేదని, జీవో కూడా ఉందన్నారు. కుర్చీ కోసం నేనెప్పుడూ పాకులాడలేదని, ప్రతి విషయానికి నన్నే టార్గెట్ చేస్తున్నారని గంగాడ సుజాత అన్నారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వైసీపీ అడ్డాలో ఫిఫ్టీ.. ఫిఫ్టీ..

**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 9)**

ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని చేజర్ల మండలంలోని యనమదల గ్రామం దశాబ్ద కాలంగా వైసీపీ నేతల కనుసన్నల్లో ఉండేది. ఈ గ్రామాన్ని వారు తమ అడ్డాగా భావించేవారు. పంచాయతీ ఎన్నికల్లో వారిదే పై చేయి.. ఈ గ్రామంలో మొత్తం 595 ఓటర్లు ఉన్నారు. ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో సామ, దాన, భేద మంత్రాలు జపించి వైసిపి నేతలు ఓటర్లను అధిక సంఖ్యలో వారి వైపు మళ్లించుకునేవారు. అయితే గత నెల మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ నేతల మంత్రాలన్నీ నిర్వీర్యం అయ్యాయి. యనమదల గ్రామంలో 595 ఓట్లకు గాను 556 ఓట్లు పోలయ్యాయి. అందులో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కి 293 ఓట్లు రాగా.. అలాగే ప్రత్యర్థికి కూడా 293 ఓట్లు వచ్చాయి. మరో 10 ఓట్లు ఇతరులకు వెళ్లాయి. గతంలో ఆత్మకూరు నియోజవర్గంలో రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు ఆనం రామనారాయణ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు యనమదల గ్రామంలో చేపట్టారు. కాగా యనమదల గ్రామంలో ఎన్నికల ప్రచారంకు విచ్చేసి గ్రామ ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించారు. గతంలో ఆయన హయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రస్తుతం ఓటర్లు కూడా ఈ గ్రామంలో వైసీపీ ముసుగు నుంచి బయటిపడి ఆనం రామ నారాయణ రెడ్డికి అండగా నిలవడంతో వైసీపీ అడ్డా సమానమైంది. దీంతో ఇరు పార్టీలకు సమాన ఓట్లు రావడంతో.. మెజార్టీ వస్తుందనుకున్న వైసీపీ నేతల అంచనాలు ఆ గ్రామంలో చతికల పడ్డాయి. దీంతో వైసీపీ నేతల వ్యూహం ఫలించకపోవడంతో ఒకప్పుడు హీరోలైన వైసీపీ నేతలు నేడు జీరో అయ్యారని పలువురు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

# టీడీపీ నేతలకు సిటీ ఎమ్మెల్యే నారాయణ కృతజ్ఞతలు

**ఆయా డివిజన్లలోని నేతల ఇళ్లకు వెళ్లి పూలబొకేలు అందజేసి అభినందనలు**

**తన విజయానికి ఆయా డివిజన్లలో అత్యధిక మెజార్టీ రావడంతో ఆనందం**

**కార్యకర్తలను ఆదుకునేందుకు సంక్షేమ నిధి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 9)**

2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేసిన ఆయా డివిజన్ల నేతలకు నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో నగర నియోజకవర్గ పరిధిలో నిర్ధారించిన టార్గెట్ మేరకు ఫలితాలను సాధించిన డివిజన్ల నేతల ఇళ్లకు ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా వెళ్లి పలకరించారు. వారికి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. తానెప్పుడుగా అండగా ఉంటానని నారాయణ హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఆయా డివిజన్ల నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ తన విజయానికి అహర్నిశలు పని చేసి అత్యధిక మెజార్టీ వచ్చేలా క్షేత్రస్థాయి నుంచి పని చేసిన నాయకులను అన్ని విధాలా ఆదుకునేందుకు తామెప్పుడు ముందుంటామని తెలిపారు. అందుకు సంక్షేమ నిధి ద్వారా చేయూత ఇస్తున్నట్లు చెప్పారు. నాయకులకు ఏ అవసరం వచ్చినా స్వయంగా తనను సంప్రదించవచ్చని నారాయణ భరోసా ఇచ్చారు. సమాజమే దేవాలయం,





ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీలో అగ్ర నాయకులతో పాటు సామాన్య కార్యకర్తలకు, ప్రజలకు సమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. తన గెలుపులో నేతలు, కార్యకర్తల శ్రమ ఎంతో ఉందని వారిని ప్రశంసించారు.

# ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో నీలినీడలు

**అంధకారంలో 18 వేలకు పైగా యువకుల భవితవ్యం**

**కొత్త మద్యం పాలసీ వస్తే**

**సేల్స్ మెన్, సూపర్వైజర్ పోస్టుల ప్రశ్నార్థకమే**




**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 9)**

ఉన్న ఊరిలో ఉద్యోగం కావడంతో జాయిన్ అయ్యారు. ఇంటి బాధ్యతలు నెత్తిన పడడంతో పని చేస్తున్నారు. డిగ్రీలు, పీజీలు చదివి చిన్నపాటి ఉద్యోగానికి పరిమితం అయ్యారు. ఉన్న ఉద్యోగమే గొప్ప అని సర్దుకు పోతున్నారు. అయితే ఇప్పుడు వాళ్ళ ఉద్యోగ భద్రతపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే యువకుల దీనగాథ ఇది. గత ప్రభుత్వంలో నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వ దుకాణాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో 3600 ప్రభుత్వం మద్యం దుఖానాల్లో సుమారు 18 వేల మంది యువకులకు పైగా ఉద్యోగులుగా కొనసాగుతున్నారు. సేల్స్ మెన్‌కు ఇంటర్ అర్హత కాగా, సూపర్వైజర్ పోస్టుకు డిగ్రీ అర్హత పెట్టారు. ఉద్యోగాలు లేకపోవడం, చదువు పూర్తయి ఖాళీగా ఉండటంతో చాలా మంది యువకులు బ్రాందీ షాపుల్లో ఉద్యోగాలు అయినా సరే పని చేసేందుకు ముందుకు వచ్చారు. కోవిడ్‌లో సైతం ధైర్యంగా విధులు నిర్వహించారు. ఇలా గత ఐదేళ్ల ప్రభుత్వనికి ఆదాయాన్ని సమకూర్చడంలో తగినపాత్ర పోషించారు.

**ఇది 18 వేల మంది సమస్య కాదు..**

**18 వేల మంది కుటుంబాల సమస్య...**

ఇప్పుడు నూతన ప్రభుత్వంలో మద్యం పాలసీ మారుస్తారని, ప్రైవేటీకరణ చేస్తారని వార్తలు రావడంతో ఉద్యోగులును తొలగిస్తారని ఆందోళన మొదలైంది. ఇప్పటి వరకు ప్రభుత్వం తరపున పనిచేసిన వీరిని తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోతున్నారు. ఒకవేళ ఇతర ఉద్యోగాలకు ప్రయత్నించినా ఎవరు కూడా ఈ అనుభవాన్ని చూసి ఏ ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మా యందు దయ ఉంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో తమ సేవలు వినుయోగించుకోవాలని వేడుకుంటున్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మద్యం పాలసీ విషయంలో నిర్ణయం తీసుకునేముందు ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు ప్రకాశం జిల్లా ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది అసోసియేషన్ వారు ఆవేదనను వెలిబుచ్చారు. మరి నూతన ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి మరి...!

# మచిలీపట్నం ఎమ్మెల్యేను కలిసిన ఏడుకొండలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 9) మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన కొల్లు రవీంద్రను ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ మార్కాపురం నియోజకవర్గ ఛైర్మన్ మలిశెట్టి ఏడుకొండలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేక్ కట్ చేసిన అఖిల భారత గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9) అఖిల భారత గాండ్ల తేలుకుల సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా తరుపున ఆదివారం రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయి శుభసందర్భంగా వారికి అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం తరపున శుభాకాంక్షలు తెలియపరుస్తూ గానుగుపాలెం ఒంగోలులో భారీ కేక్ కటింగ్, చిన్నపిల్లలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమానికి గాండ్ల సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు బచ్చల శివప్రసాద్, టౌన్ అధ్యక్షుడు ఊటుకూరు ప్రసాద్, సెక్రెటరీ వరికుంట సురేష్ బాబు, ఉపాధ్యక్షులు దాసరి వెంకట నాగరాజు, కమిటీ సభ్యులు సీహెచ్ హరిబాబు, ఎం వీరాస్వామి, డి సురేష్ బాబు, రమేష్, సునీల్, రమేష్, గురవయ్య, ఉదయ్ కుమార్, ఎం మాధవి, కుల సంఘ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని భారీ కేక్ కటింగ్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

# ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మానం



(షణ్ముఖ వెలుగు, వరదయపాలెం, జూన్ 9) రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడంపై ఎమ్మెల్యేకు వరదయ్యపాలెం ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. రెండోదఫా కూటమి తరపున విజయం సాధించిన ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెంలో ఆదివారం పర్యటనలో భాగంగా వరదయ్యపాలెం మండల ఉపాధ్యాయులు ఎంఎల్ఏను ఘనంగా సన్మానించారు. రెండోసారి విజయ సాధించి ప్రజాసేవలో అంకితం కావడం అభినందనీయం అనీ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కొనేటి ఆదిమూలం మాట్లాడుతూ కూటమిని విజయ పథం దిశగా చేర్చి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ఉద్యోగస్తులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు కులశేఖర్, నాదెళ్ల మురళీ, పోలూరు జగన్నాథం పూడి శ్రీనివాసులు యాదవ్,శశికుమార్ హరినాథ్, రాము, రవి, రాజయ్య చెంగయ్య, పురుషోత్తం గంగాధర్, రుషేంద్ర, సురేష్ భగవాన్ పరంధామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్వీర్యాన్ని టీడీపీ, జనసేనలు అడ్డుకోవాలి

## సేవ్ కాన్స్టిట్యూషన్ - సేవ్ ఇండియా గద్దర్ ఆశయం
## గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుమ్మడి సూర్య కిరణ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9) రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్న బిజెపి కార్యాచరణను తెలుగుదేశం, జనసేన పార్టీలు అడ్డుకోవాలని ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమారుడు, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుమ్మడి సూర్య కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని ప్రెస్ క్లబ్‌లో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సూర్యకిరణ్ మాట్లాడారు. మోడీ ప్రధానిగా వచ్చాక రాజ్యాంగానికి, తద్వారా ఈ దేశ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని గుర్తించిన తన తండ్రి గద్దర్ సేవ్ కాన్స్టిట్యూషన్ - సేవ్ ఇండియా పేరుతో ప్రతి పల్లెకు తిరిగి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేశారన్నారు. ప్రజాస్వామిక వాదులను, విద్యావంతులను, మేధావులను, ప్రజా సంఘాలను కలసి రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు మద్దతు కూడగట్టారన్నారు. భారత రాజ్యాంగం బిజెపికి 400 సీట్లు వస్తే మార్చేది కాదని, స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన లక్షలాది మంది ప్రజల ప్రాణత్యాగాలకు ప్రతిరూపమన్నారు. 2024 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒంటరిగా 400 ఎంపీ సీట్లు దక్కి ఉంటే, రాజ్యాంగాన్ని, మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రానికి జిరాక్స్ కాపీగా రూపొందించే వారన్నారు. అదృష్టవశాత్తు, ఆశించిన సీట్లు రాక, తెలుగుదేశం, జనసేన వంటి ప్రాంతీయ పార్టీల మద్దతుతో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో, సెక్యులర్ పార్టీలని చెప్పుకుంటున్న టిడిపీ, జనసేన వంటి ప్రాంతీయ పార్టీలు రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడాలన్నారు. బిజెపి చర్యలకు అడ్డుగా నిలవాలన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ బిజెపికి రాజ్యాంగాన్ని మార్చేందుకు అవసరమైన 400 సీట్ల సంపూర్ణ మెజారిటీ వచ్చి ఉంటే, ముస్లింలతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కును నిరాకరించే వారన్నారు. స్వాతంత్రానికి పూర్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు ఓటు హక్కు లేదన్నారు. అంబేద్కర్ ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఓటు హక్కు కల్పించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లను తొలగించేవారన్నారు. భారతదేశంలో మతపరమైన రిజర్వేషన్లకు అవకాశం లేదని చెప్పిన భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చిన తెలుగుదేశం పార్టీకి ముస్లింలు ఓటు వేయటం ఆశ్చర్యంగా ఉందన్నారు. దళితులు, బహుజనులు, క్రైస్తవులు, ముస్లింల ఓట్లతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ,




మైనార్టీ వర్గాలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగంలో బలహీనుడికి బలవంతుడికి సమన్యాయం కల్పించారన్నారు. మోడీ రాజ్యాంగంలో అగ్రకులాలకు, అగ్రవర్ణాలకే న్యాయం దక్కుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలస పోతుందని, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా తీసుకురావాలని, ప్రత్యేక హోదా ద్వారానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని నాగేంద్ర అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు చప్పిడి వెంగళరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ప్రోగ్రామింగ్ స్కిల్స్ తప్పనిసరిగా నేర్చుకోవాలి

## ఎక్సెల్ సొల్యూషన్ సీఈవో డాక్టర్ రవికుమార్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9) స్థానిక అంజయ్య రోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ ప్రాంగణంలో త్వరలో ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరబోతున్న విద్యార్థులకు ఫ్రీ ఆస్క్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎక్సెల్ సొల్యూషన్ సీఈవో డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో కంప్యూటర్ వినియోగం మరింతగా పెరుగుతుందని, అన్ని రంగాల్లో కంప్యూటర్ సేవలు తప్పనిసరి అవుతాయని, విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన మొదటి సంవత్సరం నుంచే కొత్త కొత్త ప్రోగ్రామింగ్ సాఫ్ట్‌వేర్‌లు నేర్చుకోవాలని, అప్పుడే క్యాంపస్ సెలెక్షన్స్‌లో జాబ్ సాధించగలుగుతారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మరొక అతిథి ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో సీనియర్ డేటా అనలిస్ట్ పనిచేస్తున్న బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రోగామింగ్ స్కిల్స్ బాగా నేర్చుకోవాలని, అవి కష్టం అనుకోకుండా ఇష్టంగా నేర్చుకోగల్గితే పెద్ద పెద్ద కంపెనీలలో మంచి ప్యాకేజీతో జాబ్స్ పొందవచ్చున్నారు. నేర్చుకునే సమయంలో ఏకాగ్రత కుదరకపోతే మెడిటేషన్ చేస్తే అన్ని సమస్యలు సులభంగా అధిగమించి సక్సెస్ అవ్వచ్చని ఉద్బోధించారు. కార్యక్రమంనకు అధ్యక్షత వహించిన బ్రిలియంట్ సంస్థ అధినేత డాక్టర్ న్యామత్ మాట్లాడుతూ బ్రిలియంట్ సంస్థ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయడానికి ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ డాక్టర్ తహూరా కోర్స్ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, మోటివేషన్ ట్రైనర్ ప్రసాద్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# త్రిపురాంతకం సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఉప్పల్ టైగర్ విజయం




(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూన్ 9) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆదివారం బొందలపాటి చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ హెూరాహెూరీగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన త్రిపురాంతకం టౌన్ టీమ్, ఉప్పల్ టైగర్ టీమ్ మధ్య జరిగిన సెమి ఫైనల్ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన టౌన్ టీమ్ పది ఓవర్లులో 92 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన ఉప్పల్ టైగర్ టీమ్ 93 పరుగులు చేసి విజయం సాధించింది. ఉప్పల్ టైగర్ టీమ్ రంగస్వామికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను కెనడి స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గోదా దయాకర్ చేతుల మీదగా అందజేశారు.

# కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఆత్మకూరు, జూన్ 9) ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా 20వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపాలిటీ నాలుగో వార్డు అంగన్‌వాడీ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ మొహమ్మద్ షఫీ, పోతల శ్రీనాథ్, పేర్ల రాము, కృష్ణమోహన్, పులిగొర్ల సుబ్బయ్య, అల్లంపాటు జయరాంరెడ్డి, పోతులూరి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను కలిసిన ఎంవి రమేష్ కుటుంబ సభ్యులు



(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, జూన్ 9) జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను తెలంగాణ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ట్రెజరర్ ఎం వి రమేష్ బాబు కుటుంబ సమేతంగా ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంవి రమేష్‌బాబు వెంట ఆయన సతీమణి వాసవి, కుమార్తె శ్రేయ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 9) మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలోని దక్షిణపు వీధి రామాలయం వద్ద ఆదివారం ఉదయం సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య, భక్తుల జయ జయ ధ్వానాలు, రామనామస్మరణలతో వైభవపేతంగా జరిగింది. మూడు రోజుల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గరుడ వాహనంపై రాముల వారిని గ్రామోత్సవం జరిపారు. రెండోరోజు



ఆదివారం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవానికి గ్రామానికి చెందిన చుండి రామలింగారెడ్డి లక్ష్మిసునీత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సాయంత్రం వసంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కొండపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి గెలుపుకు ఎమ్మార్పీఎస్ విశేష కృషి

## ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి తోరటి ఆనంద్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జూన్ 9)
కొండపి ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి గెలుపుకు ఎమ్మార్పీఎస్ ఎంతో కృషి చేసిందని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి తోరటి ఆనంద్ మాదిగ అన్నారు. ఆదివారం స్వామిని కొండపి నియోజకవర్గం ఎంఆర్పీఎస్ క్యాడర్ అంతా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపుకు ఎమ్మార్పీఎస్ కీలకపాత్ర పోషించిందని ఎన్డీఏ గెలుపు మాదిగల గెలుపు అని నినాదంతో అహర్నిశలు కృషి చేశామని ఆనంద్ అన్నారు. మాదిగ జాతి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడమేనని ప్రకాశం జిల్లా జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గురజాల నరసింహారావు (బాబురావు)మాదిగ అన్నారు. కొండపి నియోజకవర్గ మహాజ సోషలిస్ట్ పార్టీ ఇంచార్జ్ పూనూరి క్రిస్టఫర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులు తమ వంతు సహకారాన్ని అందించి మాదిగ జాతి లక్ష్యం సాధించుకునే దిశగా తమ సహకారం అందించాలని కోరారు. స్వామిని కలిసిన వారిలో కొండపి నియోజకవర్గంలోని 6 మండలాల ఎంఆర్పీఎస్ నాయకులు గోసి పాతల తిరుపాలు, పంది ప్రభుదాసు, దేవరపల్లి సంజీవ్ కుమార్, మన్నం రాజేష్, రావినూతల బ్రహ్మయ్య, దావులూరి రాంబాబు, నరసింహం, గోసిపాతల చిట్టిబాబు, యిర్మియ, ఆదాము, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికారంగ దిగ్గజం, ఫిల్మ్ సిటీ అధినేత రామోజీరావుకు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఆత్మకూరు, జూన్ 9)
పత్రికారంగ దిగ్గజం, ఫిల్మ్ సిటీ అధినేత స్వర్గీయ చెరుకూరి రామోజీరావు అంతిమయాత్ర సందర్భంగా మద్రిపాడులో మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలు మేర ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో రామోజీరావు కి అశ్రునయనాలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ, యలగాల వెంకటేశ్వర్లు, కర్యావుల శ్రీను, గోపిదేశి కొండయ్య, మద్దిపాట శ్రీనివాసులు, కోటా ఓబులు రెడ్డి, రాటకొండ సుబ్బయ్య, గంగినేనీ భాస్కర్, యఱ్ఱగంగు వెంకటేశ్వర్లు, రాటకొండ బలరాం, మద్రిపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు శాఖాపురం సురేష్ తిక్కవరం గ్రామ అధ్యక్షులు మాడుపూరు చంద్రబాబు, నరేష్, రమేష్, శాఖమూరి ప్రసాద్, బాబు, పత్రికారంగ విలేకరులు, రామోజీరావు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సుంకేసులలో టీడీపీ నాయకుల విజయోత్సవ ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 9)
ఆంధ్రప్రదేశ్‌లో 2024 సార్వత్రిక ఎన్నికలలో కూటమి అఖండ విజయాన్ని సాధించిన సందర్భంగా పెద్దారవీడు మండలం సుంకేసులలో టిడిపి నాయకులు మాజీ మండల కన్వీనర్ చంద్రగుంట నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మరోసారి ఉనికి పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని మంచి అభివృద్ధి బాటలో నడిపిస్తూ, సుంకేసుల ముంపు గ్రామ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ టిడిపితోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకేసుల టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వీట్లు పంచుకున్న బీజేపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ నాయకత్వంలో ఒంగోలులో రత్నమహల్ సెంటర్‌లో బిజెపి నాయకులు, కార్యకర్తలు .అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి, మిఠాయిలు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ భారత దేశం ముద్దు బిడ్డ, మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. అంటే దేశములో ఉన్న 140 కోట్ల మంది ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, వరుసగా జవహర్లాల్ నెహ్రూ తరువాత మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ పదవీ భాద్యతలు స్వీకరించటం , దేశ వ్యాప్తంగా ప్రజలు ఆనందముగా సంబరాలు జరుపుకోవటం చూస్తుంటే ప్రపంచ దేశాలు లలో ఆలోచన మొదలైందన్నారు. రక్షణ, ఆర్థిక, విదేశీ వ్యవహారాలలో భారతదేశము ప్రపంచంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. ఒక చాయ్ వాలా దేశానికీ మూడు సార్లు ప్రధానిగా చేయటం ప్రజల అదృష్టమని కొనియాడారు. పేముల మోజీ, మధు, వీరభద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.



# ఆనంను కలిసిన చేజర్ల ఎస్ఐ ప్రభాకర్



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 9)
చేజర్ల మండల ఎస్ఐ ఎన్ ప్రభాకర్ ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని శాంతిభద్రతల విషయంపై వారు చర్చించారు.

# రోజుకో ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..



ఖర్జూరాలు తింటే ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి తినడానికి ఎంత రుచిగా ఉంటాయో ఇందులో గుణాలు ఆరోగ్యానికి అంతే మేలు చేస్తాయి. కాబట్టి, రోజూ వీటిని మీ డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది. కాబట్టి రోజూ ఓ ఖర్జూరం తింటే కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

**ఖర్జూరాల్లోని పోషకాలు..**ఖర్జూరాల్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి 6, కెలు పుష్కలంగా ఉంటాయి.

**శక్తి పెరగడం..**ఖర్జూరంలోని పోషకాలు శక్తిని పెంచుతాయి. ఇందులోని గ్లూకోజ్ శరీరానికి మేలు చేస్తుంది. అందుకే, ఉపవాసం ఉన్నవారు ఈ డేట్స్‌ని తింటారు.

**జీర్ణక్రియ..**ఖర్జూరాల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియని మెరుగ్గా చేసి ప్రేగు కదలికల్ని సులభతరం చేస్తుంది. ఖర్జూరాలని తింటే మలబద్ధకం దూరమవుతుంది.

**గుండె ఆరోగ్యం..**

ఖర్జూరాలని రెగ్యులర్‌గా తింటే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. వీటిలో కేలరీలు తక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, వీటిని తింటే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.



**బ్లడ్ షుగర్ లెవల్స్..**ఖర్జూరాలు రక్తంలోని చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. ఇది సహజమైన తీపిని కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా, స్థిరంగా పెంచుతాయి.


**బరువు తగ్గడం..**ఇందులోని పీచు, ఇతర పోషకాలు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది మొత్తం కేలరీలను తగ్గించి బరువు కంట్రోల్ చేయడంలో సాయపడుతుంది.

**బ్రెయిన్ పనితీరు, ఎముకల ఆరోగ్యానికి..**

ఖర్జూరాల్లో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్రెయిన్ పనితీరుకి హెల్ప్ చేస్తాయి. ఖర్జూరాల్లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలకి ఇవన్నీ చాలా అవసరం. కాబట్టి, వీటిని రోజూ తినడం మంచిది.

# ఈజీగా తెల్లజుట్టుని నల్లగా చేసుకోండిలా..







తెల్లజుట్టుని నల్లగా మార్చేందుకు అనేక మార్గాలను వెతుకుతారు. దీనికోసం చాలా మంది మార్కెట్‌లోని కృత్రిమ మార్గాలు ఫాలో అవుతారు. అయితే, అలాంటి కలర్స్ వాడితే జుట్టుకి అంత మంచిది కాదు. దీని వల్ల హాని కలుగుతుంది. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే ఓ టిప్‌ని ఫాలో అవ్వవొచ్చు. దీనికి కావాల్సిన పదార్థాలు, ఎలా వాడాలో తెలుసుకోండి.

**కావాల్సిన పదార్థాలు**

**లవంగాలు**

**బ్లాక్ టీ**

**అందమైన జుట్టుకోసం టిప్స్..**

**లవంగాలు..**

**లవంగాలు..**


లవంగాల్లో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మన జుట్టుకి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇందులో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జుట్టుని రిపేర్ చేసి మెరుపుని అందిస్తుంది.

**బ్లాక్ టీ..**బ్లాక్ టీ కూడా జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని వాడడం వల్ల గ్రే హెయిర్ తగ్గి జుట్టు మెరుస్తూ అందంగా కనిపిస్తుంది. రోజూ జుట్టుని బ్లాక్ టీతో కడిగితే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

**ఏం చేయాలి..**ముందుగా రెండు కప్పుల నీటిని తీసుకోండి. అందులో ఐదారు లవంగాలు పొడిలా చేసి వేయండి. ఇందులోని టీ పొడి వేయండి. దీనిని సిమ్‌లో పెట్టి మరిగించండి. రెండు కప్పుల నీరు ఓ కప్పు అయ్యేవరకూ మరిగించండి. తర్వాత చల్లార్చి వడగట్టండి.

**జుట్టుకి అప్లై..**ఇలా తయారైన నీటిని జుట్టుకి నేరుగా అప్లై చేయండి. దీని వల్ల జుట్టు నల్లగా మారడమే కాకుండా పొడుగ్గా పెరుగుతుంది. ఇది ఎవరైనా వాడొచ్చు. ప్రతిరోజు రాయడం వల్ల రిజల్ట్ ఉంటుంది.

# బరువు తగ్గేందుకు మెడిసిన్స్ వాడుతున్నారా..ఈ సమస్య వస్తుంది జాగ్రత్త..




బరువు పెరగడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలొస్తాయి. సరైన లైఫ్‌స్టైల్ లేకుండా, ఆరోగ్య సంబంధిత కారణాల వల్ల ఈ సమస్య వస్తుంది. అదే విధంగా, ఈ సమస్య కారణంగా చాలా ఆరోగ్య సమస్యలొస్తాయి. అందులో మధుమేహం, రక్తపోటు, హై కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. దీంతో కొంతమంది ఎలాగైనా బరువుని తగ్గించుకోవాలని వివిధ రకాల సప్లిమెంట్స్ తీసుకుంటారు. కానీ, దీని వల్ల సమస్య గురించి తెలుసుకోండి.

**గ్యాస్ట్రోపరేసిస్..**దీనినే కడుపుకి వచ్చే పక్షవాతం అంటారు. ఇది కడుపు కండరాలు, అంతర్గత అవయవాలను దెబ్బతీస్తాయి. పొత్తికడుపు స్ట్రోక్ పేగు కండరాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. దీని వల్ల కండరాలు బలహీనపడి పనిచేయడం కష్టమవుతుంది. జీర్ణక్రియ కష్టమవుతుంది. ఇది ఉబ్బరం, వాంతులు, వికారం, అజీర్ణం వంటి సమస్యల్ని కలిగిస్తుంది.

కొలెస్ట్రాల్‌ని కరిగించి బరువు తగ్గించే డ్రింక్..

**ఇతర కారణాలు..**సర్జరీలు : కడుపుకి ఏదైనా కొన్ని శస్త్రచికిత్సలు కడుపు పక్షవాత ప్రమాదాన్ని కలిగిస్తుంది. దీని కారణంగా కడుపు గోడ దెబ్బతింటుంది.



ఒత్తిడి : ఒత్తిడి, మానసిక ఆందోళన వంటి పరిస్థితులు కడుపు సున్నితత్వాన్ని తగ్గిస్తాయి. కడుపు కండరాల్లో ఇన్ఫెక్షన్, కడుపు పక్షవాతానికి దారితీస్తుంది.


పొత్తికడుపు గాయాలు : కడుపుకి తీవ్ర గాయం కడుపు పక్షవాతం కలిగిస్తుంది. ఫలితంగా కడుపు కండరాలు దెబ్బతింటాయి.

షుగర్ : షుగర్ ఉన్నవారు కడుపులో పుండ్లు ఏర్పడతాయి. అధిక రక్త చక్కెర, నొప్పి కండరాల బలహీనత, సాధారణ ప్రేగు కదలికల్ని ప్రభావితం చేస్తుంది.

స్ట్రోక్ : కడుపు కండరాలను నియంత్రించే న్యూరాన్స్ దెబ్బతింటాయి. ఇది కడుపు పక్షవాతానికి దారితీస్తుంది.

**లక్షణాలు..**

- **జీర్ణక్రియ తగ్గడం**
- **ఆకలి లేకపోవడం**
- **ఉబ్బరం**
- **కడుపు నొప్పి**
- **వాంతులు**
- **వికారం**



**సమస్యని తగ్గించేందుకు..**

పుష్కలంగా నీరు తాగాలి. రోజుకి కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగాలి.

రెగ్యులర్‌గా వర్కౌట్ చేయాలి. యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయాలి.

హెల్దీ డైట్ పాలో అవ్వాలి. ముఖ్యంగా ప్రోటీన్ రిచ్ డైట్ తీసుకోవచ్చు. దీనిని తగ్గించేందుకు తృణధాన్యాలు, పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, ప్రోటీన్ ఫుడ్ తీసుకోండి.

పొగాకు, ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించుకోండి.

ఇవన్నీ ఫాలో అయినా సమస్య తగ్గకపోతే వెంటనే డాక్టర్‌ని కలవండి.

# ఈ ప్రోటీన్ ఫుడ్స్ తింటే షుగర్ వ్యాధి కంట్రోల్ అవుతుందట..



షుగర్ ఉన్నవారు వారి హెల్త్, ఫుడ్.. రెండింటిపై కేర్ తీసుకోవాలి. ఎందుకంటే, ఆహారంలో హెచ్చుతగ్గులు ఉంటే.. అది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. ఇలా సరైన ఆహారం తీసుకుని మందులు వాడితే షుగర్‌ని కంట్రోల్ చేసుకోవచ్చు. అయితే, చాలా మంది డయాబెటిక్ డైట్ గురించి మాట్లాడేటప్పుడు కార్బోహైడ్రేట్స్, కొవ్వుల మాత్రమే తీసుకోవాలంటారు. కానీ, ప్రోటీన్ తీసుకోవడం కూడా ముఖ్యం. ముఖ్యంగా, ఆహారం నుంచి లభించే ప్రోటీన్స్‌ని తీసుకోవడం చాలా ముఖ్యం. కానీ, ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటే కిడ్నీ దెబ్బతింటుంది. కాబట్టి, దీని గురించి డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది. ప్రోటీన్ ఉన్న ఫుడ్స్ షుగర్ పేషెంట్స్‌కి మంచిది.

**హోల్ గ్రెయిన్స్..**వారానికి ఐదు కప్పుల హోల్ గ్రెయిన్స్ తీసుకోవడం మంచిది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కడుపు నిండుగా ఉంటుంది. ఎక్కువగా తినలేరు. బరువు కంట్రోల్ అవుతుంది. దీంతో ఊబకాయం ప్రమాదం తగ్గుతుంది. షుగర్‌ని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది.

**గుడ్లు..**టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడేవారు రోజుకి రెండు గుడ్లు తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి లిపిడ్స్ మెరుగ్గా చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను, రక్తపోటుని కంట్రోల్ చేసుకోవచ్చు.

**చికెన్...**చికెన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. హైపోగ్లైసీమిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. మధుమేహాన్ని నియంత్రించడానికి ఇతర ప్రోటీన్ సోర్సెస్ కంటే చికెన్ మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి.

**చేపలు..**చేపలు, సముద్రపు ఆహారం తీసుకునేవారు డయాబెటిక్ రెటినోపతితో బాధపడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అధ్యయనాలు కనుగొన్నాయి.





**లో ఫ్యాట్ మిల్క్ ప్రోడక్ట్స్..**లో ఫ్యాట్ మిల్క్ ప్రోడక్ట్స్ ఆరు నెలల పాటు తీసుకుంటే ఇన్సులిన్ నిరోధకత మెరుగవుతుంది. దీని వల్ల శరీర బరువు, లిపిడ్స్‌పై ఎలాంటి ప్రభావం చూపదు.

**సీడ్స్..**కొన్ని సీడ్స్‌లో కేలరీలు తక్కువ, ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని సాయంత్రం స్నాక్‌గా తీసుకోవచ్చు. టైప్ 2 డయాబెటిస్‌లో బాదం, వాల్‌నట్స్, పొద్దుతిరుగుడు గింజల్లో రక్తంలో చక్కెర స్థాయిలని మెరుగ్గా చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

**సోయా ప్రోడక్ట్స్..**తియ్యని సోయా ఉత్పత్తులు, ఐసోఫ్లేవోన్స్ టైప్ 2 డయాటిస్‌లో రక్షణగా పనిచేస్తాయి. అయితే సోయా ప్రోడక్ట్స్‌ని ప్రాసెస్ చేసిన సోయా పాలు, సోయా స్నాక్స్‌కి దూరంగా ఉండాలి. ఇందులోని చక్కెర శాతం గ్లూకోజ్

# స్ఫూర్తిదాయకం.... నిర్మాణ దక్షతకు అద్దం



నిజ జీవిత వ్యక్తులు, యథార్థ సంఘటనలతో రూపొందించిన స్ఫూర్తిదాయక చిత్రాలతో ఉషాకిరణ్ మూవీస్ సంస్థ ప్రతిష్ఠ మరింతగా పెరిగింది. రామోజీరావు నమ్మిన విలువలు, ఆయన అందుకు ఉదాహరణే ఈ సంస్థ నుంచి వచ్చిన నాలుగో చిత్రం 'మయూరి', ఆ తర్వాత వచ్చిన 'ప్రతిఘటన'. ఒక హిందీ పత్రికలో వచ్చిన వార్త ఆధారంగా 'మయూరి' చిత్రాన్ని నిర్మించారు. ప్రమాదంలో కాలును పోగొట్టుకొని, కృత్రిమ పాదంతో నాట్యంలో రాణించిన సుధా చంద్రన్ జీవితాన్ని ఈ సినిమాతో తెరపైకి తీసుకొచ్చారు. ప్రధాన పాత్రని సుధాచంద్రన్‌తోనే చేయించడం విశేషం. సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన స్ఫూర్తిమంతమైన ఆ చిత్రం జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది. సినిమా వచ్చి ఇన్నేళ్లయినా 'మయూరి' గురించి ప్రేక్షకుల్లోనూ, పరిశ్రమలోనూ ఇప్పటికీ చర్చ సాగుతూ ఉంటుంది. ఉషాకిరణ్ మూవీస్ అనగానే 'మయూరి' గుర్తుకొస్తుంది. సినిమా అంటే రెండున్నర గంటలపాటు ఊహాలోకంలో విహరింపజేయడం మాత్రమే కాదని నిరూపించిన చిత్రమిది. హిందీలోనూ 'నాచేమయూరి'గా పునర్నిర్మించారు రామోజీరావు. అక్కడ కూడా సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. యమున, వినోద్‌కుమార్ ప్రధాన పాత్రల్లో మోహన్ గాంధీ రూపొందించిన 'మౌనపోరాటం'తో నిజ జీవిత ఘటనలతో సినిమాల్ని రూపొందించడంలో తనదైన ప్రత్యేకతని చాటి చెప్పింది ఉషాకిరణ్ మూవీస్. ఒడిశాలో అన్యాయానికి గురైన ఓ మహిళ జీవితమే స్ఫూర్తిగా రూపొందిన చిత్రమిది. ఆ సినిమా స్ఫూర్తితో ఎంతోమంది యువతులు సమాజంలో తమకు జరిగిన అన్యాయంపై మరింత ధైర్యంగా గళమెత్తారంటే ఆ ప్రభావం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. మహిళల్ని శక్తిమంతమైన పాత్రల్లో ఆవిష్కరించడంలోనూ... ఆ పాత్రలకంటూ ఓ ఔచిత్యం ఉందని చాటడంలోనూ ముందుంటాయి ఉషాకిరణ్ మూవీస్ చిత్రాలు. అందుకు మరో ఉదాహరణ... 'ప్రతిఘటన' చిత్రం. ఓ ధీరవనిత గాథతో రూపొందిన చిత్రమిది. విజయశాంతి కీలకపాత్ర పోషించగా, టి.కృష్ణ దర్శకత్వం వహించారు. ఆ చిత్రంలోని 'ఈ దుర్యోధన...' పాటని ఎప్పటికీ మర్చిపోలేం. ఇప్పటికీ మహిళా ప్రధానమైన సినిమాలంటే గుర్తొచ్చేవాటిలో 'ప్రతిఘటన' ఒకటి. క్రీడా నేపథ్యంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో స్ఫూర్తిదాయక చిత్రం...'అశ్వని'. ఈ కథకి నిజ జీవితంలోనూ క్రీడాకారిణి అయిన అశ్వని నాచప్పని ఎంచుకున్నారు. క్రీడలు తప్ప మరో ప్రపంచం తెలియని ఆమెకి కథ, రామోజీరావు సంకల్పం నచ్చి కెమెరా ముందుకొచ్చారు. అప్పట్లో సంచలన విజయం సాధించిందీ చిత్రం. స్ఫూర్తిని రగిలించే చిత్రాలే కాకుండా... అప్పటి పరిస్థితులకి అద్దం పట్టే సామాజికాంశాలతో కూడిన చిత్రాలూ ఈ సంస్థలో రూపుదిద్దుకున్నాయి. 'అమ్మ', 'జడ్జిమెంట్', 'పీపుల్స్ ఎన్‌కౌంటర్' తదితర చిత్రాలు ఆ కోవకి చెందినవే. సామాజికాంశాలతో కూడిన పలు చిత్రాలు ఈ సంస్థలో తెరకెక్కాయి.

సినిమా కళాత్మక వ్యాపారం అని నమ్మిన రామోజీరావు నిజ జీవిత కథలతోనే సినిమాలు తీసినా, వాటికి బలమైన వినోదం, సంగీతం మేళవింపజేస్తూ సినిమాలు నిర్మించారు.

అందుకే అవి మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి.

# 'అవును'లో విజయ్ దేవరకొండను అనుకున్నా కానీ..: రవిబాబు





తాను దర్శకత్వం వహించిన 'అవును'లో హీరో క్యారెక్టర్ కోసం ముందుగా విజయ్ దేవరకొండను అనుకున్నానని దర్శకుడు రవిబాబు తెలిపారు.

వైవిధ్యభరిత కాన్సెప్టులను తెరకెక్కించడంలో రవిబాబు స్టైలే వేరు. ఆయన దర్శకత్వంలో రూపొందిన హారర్ థ్రిల్లర్ ఫిల్మ్ 'అవును' ఇందులోని కథానాయకుడి పాత్ర కోసం తొలుత విజయ్ దేవరకొండ ను అనుకున్నారట రవిబాబు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'మీ విషయంలో విజయ్ హర్ట్ అయ్యారట. నిజమేనా?' అని యాంకర్ అడగ్గా దానిపై స్పందిస్తూ 'అవును' సంగతి చెప్పారు."అతడు హర్ట్ అయ్యాడనే విషయం నాకు తెలియదు. నాతో ఎప్పుడూ చెప్పలేదు. నా దర్శకత్వంలో విజయ్ 'నువ్విలా' చిత్రంలో నటించాడు. నాకు తెలిసిన ఓ వ్యక్తి అతడిని పరిచయం చేశారు. నేననుకున్న ఓ పాత్రకు అతడు బాగుంటాడని అనిపించి, ఎంపిక చేశా. తర్వాత మూడు యాడ్స్‌కు మేం కలిసి పనిచేశాం. 'అవును'లోని హీరో పాత్రకు విజయ్‌నే అనుకున్నా. కానీ, ఆ సమయానికి అతడు అందుబాటులో లేకపోవడంతో హర్షవర్ధన్ రాణేను తీసుకోవాల్సి వచ్చింది. విజయ్‌తో ఇప్పటికీ టచ్‌లోనే ఉన్నా. ఇటీవల విడుదలైన 'ఫ్యామిలీ స్టార్'లో విజయ్‌తో కలిసి నటించా" అని క్లారిటీ ఇచ్చారు.

హీరోయిన్‌గా పూర్ణ నటించిన 'అవును' ప్రేక్షకులకు మంచి థ్రిల్ పంచింది. దానికి సీక్వెల్‌గా 'అవును 2' వచ్చిన సంగతి తెలిసిందే. రవిబాబు కథ అందిస్తూ నిర్మించిన తాజా చిత్రం 'రష్' . ఓటీటీ 'ఈటీవీ విన్'లో ఈ నెల 13న విడుదల కానుంది.

# 'కాంచన 4' రూమర్స్.. స్పందించిన రాఘవ లారెన్స్



తాను త్వరలో తెరకెక్కించనున్న 'కాంచన 4' పై వచ్చిన రూమర్స్‌పై నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ స్పందించారు. వాటిలో నిజం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "కాంచన 4' నటుల ఎంపిక గురించి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నవి రూమర్స్ మాత్రమే. నటీనటులకు సంబంధించి రాఘవ ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన త్వరలోనే వస్తుంది" అని తెలిపారు. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్‌హీరోయిన్‌గా నటించనున్నారంటూ ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే.

హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన 'కాంచన' సిరీస్ చిత్రాలు మంచి ఆదరణ పొందాయి. ఈ ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు మూడు సినిమాలొచ్చాయి. మూడు భాగాలకు లారెన్స్ దర్శకత్వం వహిస్తూ.. ప్రధాన పాత్రలో నటించారు. 'కాంచన 4' చిత్రీకరణను సెప్టెంబరులో ప్రారంభించనున్నారు.

# ఆ సినిమాలేవీ నన్ను భయపెట్టలేదు: విష్వక్ సేన్



వ్యక్తిగతంగా తనకు హారర్ జానర్ అంటే ఇష్టం ఉండదని, ఆ నేపథ్యంతో రూపొందిన చిత్రాలేవీ తనను భయపెట్టలేదని నటుడు విష్వక్ సేన్ అన్నారు. థ్రిల్ కోసం ఏ హారర్ చిత్రాన్ని చూసినా నిరాశే ఎదురయ్యేదని పేర్కొన్నారు. ఒకవేళ అవకాశం వస్తే.. ప్రేక్షకులు, అభిమానుల కోసమే హారర్ మూవీస్ చేస్తానని చెప్పారు.నటనలో ముంబయిలో శిక్షణ తీసుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ.. "అప్పుడు నా వయసు 17 ఏళ్లు. నేను మాట్లాడే హిందీ అక్కడి వారికి అర్థమవక నవ్వేవారు. తర్వాత, ఓ స్కిట్‌తో నేనేంటో నిరూపించుకున్నా" అని తెలిపారు. మరో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఒకవేళ ఎన్టీఆర్ నటించిన సినిమా ఏదైనా రీమేక్ చేయాల్సివస్తే తాను 'నా అల్లుడు'ని ఎంపిక చేసుకుంటానని చెప్పారు.

1960ల నాటి గోదావరి జిల్లాల నేపథ్యంలో రూపొందిన చిత్రమే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. రాజకీయం ఇతివృత్తంగా రూపొందిన ఈ సినిమాకి కృష్ణ చైతన్య దర్శకుడు. నేహాశెట్టి, అంజలి హీరోయిన్లు. విడుదల సమయం దగ్గర పడుతుండడంతో చిత్ర బృందం ప్రచారాన్ని మరింత వేగవంతం చేసింది.

# రివ్యూ: కల్కి..

చిత్రం: కల్కి॥ నటీనటులు: టొవినో థామస్, సైజు కురుప్, శివజిత్ పద్మనాభన్, సుదీష్, అపర్ణ నాయర్, అనీష్ గోపాల్, సంయుక్త తదితరులు॥ సంగీతం: జేక్స్ బిజోయ్॥ ఎడిటింగ్: రంజిత్ కుజూర్॥ సినిమాటోగ్రఫీ: గౌతమ్ శంకర్॥ నిర్మాత: సువిన్ కె. వర్కే, ప్రశోబ్ కృష్ణ॥ దర్శకత్వం: ప్రవీణ్ ప్రభార్॥ స్ట్రీమింగ్ వేదిక: ఈటీవీ విన్

ఇతర భాషల్లో విజయవంతమైన చిత్రాలను ఓటీటీ వేదికగా ఆస్వాదిస్తున్నారు తెలుగు ప్రేక్షకులు. మలయాళంలో మంచి విజయాన్ని అందుకున్న యాక్షన్ చిత్రం 'కల్కి'. టొవినో థామస్ కథానాయకుడిగా నటించిన ఈ మూవీ ప్రస్తుతం ఈటీవీ విన్ ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. మరి పోలీస్ ఆఫీసర్‌గా టొవినో థామస్ ఎలా నటించారు? దేనిపై ఆయన పోరాటం చేశారు?

**కథేంటంటే:** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దులో ఉన్న నంచెన్ కోట ప్రాంతంలో రాజకీయ నాయకుడు అమరనాథ్ (శివజిత్ పద్మనాభన్) చెప్పిందే వేదం. ఎవరైనా అతని మాటకు అడ్డు చెబితే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందే. తన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకునేందుకు కొందరు అమాయక ప్రజలను అక్కడినుంచి తరిమికొడతాడు. దీంతో వాళ్లు దిక్కులేక ఊరి చివర గుడిసెలు వేసుకుని జీవిస్తూ ఉంటారు. ఇదేం దౌర్జన్యమని ప్రశ్నించిన ప్రత్యర్థి పార్టీ నాయకుడిని కూడా సభలోనే దారుణంగా హత్య చేయిస్తాడు. ఆ ఊళ్లో పోలీస్‌స్టేషన్ ఉన్నా, అమర్‌నాథ్ అరాచకాలకు భయపడి ఏమీ చేయలేని పరిస్థితి. ఊరి ప్రజలకు న్యాయం చేయలేకపోయాననే బాధతో ఎస్సై విశాఖన్ (ఇర్షద్) స్టేషన్‌లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటాడు. దీంతో ఆ ఊరికి కొత్త ఎస్సై కల్కి (టొవినో థామస్) వస్తాడు. అతను వచ్చిన దగ్గరినుంచే అమరనాథ్, అతడి మనుషులను పరుగులు పెట్టిస్తాడు. మరి కల్కిపై కోపంతో అమరనాథ్ చేసిన దుశ్చర్యలు ఏంటి? వాటిని కల్కి ఎలా అడ్డుకున్నాడు? ఈ క్రమంలో కల్కి ఎవరెవరిని కోల్పోయాడు? తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

**ఎలా ఉందంటే:** పదవి, అధికారం, డబ్బు కోసం కొందరు దుర్మార్గులు ప్రజలను పట్టి పీడించడం తమకు ఎదురువచ్చిన వారిని బెదిరించడం, లొంగకపోతే దారుణంగా హత్య చేయడం. అదే సమయంలో నిజాయతీ కలిగిన పోలీస్ అక్కడి వచ్చి, ప్రజలకు అండగా నిలబడి, ఆ దుర్మార్గులకు బుద్ధి చెప్పడం ఈ ఫార్మాట్‌లో చాలా సినిమాలు వచ్చాయి

టొవినో థామస్ 'కల్కి' అందుకు భిన్నమైనదేమీ కాదు. నంచన్ కోటను అమర్‌నాథ్ అతడి కుటుంబం తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు చేసే అరాచకాలు, దుర్మార్గాలతో సినిమాను మొదలుపెట్టిన దర్శకుడు నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. అమర్‌నాథ్ ఆగడాలు భరించలేక ఎస్సై విశాఖ్ ఆత్మహత్య చేసుకోవడంతో కథ కీలక మలుపు తిరుగుతుంది. ఆ తర్వాత కొత్త ఎస్సైగా కల్కి రావడం, వచ్చి రాగానే అమర్‌నాథ్ మనుషులపై విరుకుపడే సన్నివేశాలు మాస్ ప్రేక్షకులను అలరిస్తాయి. అక్కడినుంచి నంచన్‌కోటలో కల్కి హవా నడుస్తుంది. రాజకీయ నాయకుల అండతో ఎదిగిన రౌడీలను ఎరిపారేస్తూ సాగే కల్కి ప్రయాణం ఆసక్తిగా ఉంటుంది. (%చబిజిదిరి ళీళిఖీరిలి జీలిఖీరిలిగీ%) అమర్‌నాథ్‌కు కుడి భుజం లాంటి ఉమర్ (హరీశ్ ఉత్తమన్)ను చావగొట్టి రెండు కాళ్లూ తీసేసే సీన్ హీరోయిజాన్ని ఓ స్థాయిలో ఎలివేట్ చేశాడు దర్శకుడు. ద్వితీయార్ధంలో కల్కి పాత్ర మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని భావించిన ప్రేక్షకుడికి కాస్త నిరాశ కలిగించాడు. ప్రతీ విషయంలోనూ అడ్డు తగులుతున్న కల్కిని అంతం చేసే క్రమంలో అమర్‌నాథ్ చేసే దారుణాలు మరింత క్రూరంగా ఉంటాయి. కల్కి తన ప్రియమైన వారిని కోల్పోయే సన్నివేశాలు భావోద్వేగాన్ని కలిగిస్తాయి. సినిమా ముందుకుసాగే కొద్దీ పూర్తి రివేంజ్ డ్రామాగా నడుస్తుంది. ఒక రొటీన్ మాస్ యాక్షన్ సీక్వెన్స్‌తో క్లైమాక్స్‌ను ముగించాడు దర్శకుడు.

**ఎవరెలా చేశారంటే:** మలయాళ అనువాద చిత్రాల ద్వారా నటుడు టొవిన్ థామస్ ఓటీటీ ప్రేక్షకులకు పరిచయం. ఎస్సై కల్కిగా ఆయన నటన ఆద్యంతం సీరియస్‌గా సాగుతుంది. మిగిలిన పాత్రలేవీ తెలుగు వారికి పెద్దగా పరిచయం లేదు. దర్శకుడు ప్రవీణ్ ప్రభారమ్ ఎంచుకున్న కథ కొత్తదేమీ కాదు. ఈ ఫార్మాట్‌లో కొన్ని వందల చిత్రాలు వచ్చాయి. అందులో ఇదీ ఒకటిలా ఉంటుందే తప్ప, భిన్నంగా ఏమీ లేదు. అయితే, కల్కి పాత్రను చూపించిన తీరు, యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించిన విధానం మాస్ ప్రేక్షకులను మెప్పిస్తుంది.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com